వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ కాపీ

సోమవారం 02.11.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి

భగవంతుడు సర్వాంతర్యామి



6

జ్ఞానేశ్ జైలుకే





- ప్రధాని మోదీ, అమిత్ షా కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదు
- 'ఓట్ బచావో.. దేశ్ బచావో' ర్యాలీలో గళమెత్తిన ఇండి కూటమి నేతలు
- బీజేపీ చేస్తున్నది కేవలం ఓట్ల చోరీ కాదు.. ప్రజాస్వామ్యానికి తీరని ద్రోహం
- ఎన్నికల అక్రమాలతోనే మోదీ, షా ప్రధాని, హోంమంత్రి అయ్యారు
- అందరికీ అవకాశం ఉండే శివుడి బారాత్ వంటి దేశం కావాలి: రాహుల్
- మోదీ గద్దె దిగాల్సిందే: ఖర్గే.. యూపీ ఎన్నికల నుంచే బీజేపీ ఔట్: అఖిలేశ్

బీజేపీ ఓట్ల చోరీ, 'సర్' పేరిట అక్రమాల్లోభాగస్వామి అయిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ జైలుకు వెళ్లక తప్పదంటూ ఇండి కూటమి కదం తొక్కింది. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించింది. జ్ఞానేశ్‌కు ఉద్వాసన పలికే వరకు తమ పోరు ఆగదని స్పష్టం చేసింది. 'ఓట్ బచావో, దేశ్ బచావో' పేరిట ఆదివారం ఇండి కూటమి ఢిల్లీలో మెగా ర్యాలీ, రాంలీలా మైదానంలో సభ నిర్వహించింది. ఇండి కూటమి నేతలంతా ఇందులో పాల్గొని బీజేపీ ఓట్ల చోరీపై తీవ్రస్థాయిలో గళమెత్తారు. ఆదివారం మధ్యాహ్నం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి ప్రతిపక్ష నేతలు మింటో రోడ్, కన్నాట్ ప్లేస్ జంక్షన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలోని రాంలీలా మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతిపక్ష నేతలంతా ఒకే ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించారు.దేశం నలుమూలల నుంచి కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాల నేతలు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. 'ఓటు దొంగలు గద్దె దిగాలి. ఓటును కాపాడండి.. దేశాన్ని రక్షించండి' అంటూ నినాదాలు చేశారు.

4

మోడీని గద్దె దించుతాం



ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ..ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ సర్కార్

మోదీని నాలుగోసారి గద్దెనెక్కించడానికే ఓట్ల దోపిడీ

ఈసీ స్వతంత్రతను కోల్పోయింది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నాడు రావణుడిని ఓడించేందుకు రాముడికి వానర సేన తోడ్పడినట్లు, నేడు మోదీని ఓడించేందుకు వానర సైన్యంలా తమ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమై ఢిల్లీకి చేరుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను, ఓటర్ల జాబితాలను తారుమారు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని విమర్శించారు. ఈ ఓటు చోరీపై రామ్‌లీలా మైదాన్‌లో తాము సమరశంఖం పూరిస్తున్నామని అన్నారు.



అన్నీ బంద్.. రాజ్యమేలుతున్న 'రాబంద్'

ఆదిలాబాద్ రైతు గర్జన సభలో కేటీఆర్ ఫైర్

రాష్ట్రంలో రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేదు

నీళ్లు, కరెంట్, పరిశ్రమలు, పథకాలు అన్నీ బంద్ చేసిన్రు

కేసీఆర్‌లో.. కే అంటే కాలువలు, సీ అంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లు..

కాంగ్రెస్ అంటే కరువు, కన్నీళ్లు, వలసలు అని ధ్వజం

5

ఘనంగా ఈటల క్షమిత జన్మదిన వేడుకలు

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ యాదవ్

వాస్తవం : మనోహరాబాద్:

తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకురాలు ఈటల క్షమిత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.క్షమిత పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం కుచారం గ్రామానికి చెందిన మెదక్ జిల్లా భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ యాదవ్ ఆమెను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఈటల క్షమితకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ,ఈటల క్షమిత భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని,ప్రజాసేవలో నిరంతరం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఆమె ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని,రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.జన్మదిన వేడుకల సందర్భంగా ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉందని కిరణ్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గోదావరిఖని వాసికి డాక్టరేట్

ఒప్పంద అధ్యాపకురాలు
తోడేటి సంగీతకు అరుదైన గుర్తింపు

వాస్తవం : గోదావరిఖని



మంచిర్యాల జిల్లా చెన్నూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒప్పంద అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న గోదావరిఖనికి చెందిన తోడేటి సంగీత డాక్టరేట్ సాధించారు.రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో గల జ్యోతి విద్యాపీఠ్ మహిళా విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర విభాగంలో డాక్టర్ సుమన్ కుమారి పర్యవేక్షణలో ఆమె పరిశోధన పూర్తి చేశారు.'వేగంగా అమ్ముడయ్యే వినియోగ వస్తువుల పట్ల గ్రామీణ వినియోగదారుల వైఖరిపై సమగ్ర విశ్లేషణ' అనే అంశంపై సమర్పించిన పరిశోధనా గ్రంథానికి గుర్తింపుగా విశ్వవిద్యాలయం సంగీతకు డాక్టరేట్ ప్రదానం చేసింది.గోదావరిఖనికి చెందిన సంగీత అధ్యాపక వృత్తిని కొనసాగిస్తూనే పరిశోధనలో పట్టుదలతో ముందుకు సాగి డాక్టరేట్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆమెకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.



జాతీయ స్థాయి క్రికెట్‌కు ఎంపికైన స్ఫూర్తికి సన్మానం

అండర్-17 మహిళల క్రికెట్‌లో
ప్రతిభ చాటిన విద్యార్థినికి అభినందనల వెల్లువ

వాస్తవం : గోదావరిఖని



ఎన్‌టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన స్ఫూర్తి అండర్-17 మహిళల క్రికెట్ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా విశ్వభారతి పాఠశాలలో శ్రీ హనుమాన్ అకాడ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అకాడ విద్యార్థినీ విద్యార్థులందరూ కలిసి స్ఫూర్తికి శాలువా కప్పి ఘనంగా సన్మానించడంతో పాటు బహుమతి అందజేశారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ హనుమాన్ అకాడ ఇన్‌చార్జ్ కంది నాగరాజు మాట్లాడుతూ చిన్న వయసులోనే జాతీయ స్థాయి క్రికెట్‌కు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని స్ఫూర్తి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కంది సుజాత , లక్ష్మి, మహేందర్,ముత్యాల సాయిరాం, డెన్ని, భరత్, సూర్య పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి

పబ్బ వెంకటేశంకు సన్మానం

వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ హోదా నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన పబ్బ వెంకటేశంను వేములవాడ గోపా, రేణుక మాత ఎల్లమ్మ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపా రాష్ట్ర బాధ్యులు, న్యాయవాది నేరెళ్ల తిరుమల గౌడ్ మాట్లాడుతూ పబ్బ వెంకటేశం పోలీస్ శాఖలో చేరిన నాటి నుండి నేటి వరకు ఎంతో నిబద్ధతతో, క్రమశిక్షణతో అంకితభావంతో విధులు నిర్వహించారని, ప్రజల రక్షణే ధ్యేయంగా అహర్నిశలు శ్రమించి, శాంతి భద్రతల పరిరక్షణలో పబ్బ వెంకటేశం చూపిన ప్రతిభ, సమర్థత శ్లాఘనీయమైనవని, శాఖాపరంగా వెంకటేశం సేవలను గుర్తిస్తూ ఉన్నతాధికారులు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించడం ఎంతో గర్వకారణమని, ఈ పదోన్నతి వెంకటేశం కష్టానికి, నిరంతర సేవలకు దక్కిన నిజమైన గౌరవమని, భవిష్యత్తులో వెంకటేశం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విధి నిర్వహణలో మరిన్ని విజయాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారాయణ, వేములవాడ మండల అధ్యక్షుడు దూలం సంపత్ గౌడ్, రేణుక మాత ఎల్లమ్మ గౌడ సంఘం బాధ్యులు బాలుసాని తిరుపతి గౌడ్, పొన్నం రవిచంద్ర గౌడ్, న్యాయవాది నాగుల సంపత్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఓట్ చోరీకి వ్యతిరేకంగా పోరాడుదాం

ఢిల్లీ ర్యాలీలో జైపూర్ కాంగ్రెస్ నేతలు

వాస్తవం : జైపూర్:

దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభలో జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. భారత దేశంలో గత కొన్ని నెలలుగా బిజెపి ఓటర్లను చోరీ చేస్తుందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో ఢిల్లీలో భారీ ప్రభుత్వ వ్యతిరేక సభను నిర్వహించారు.మన ఓటు చోరీకి వ్యతిరేకంగా నిర్వహించిన ఈ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు జైపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు ఢిల్లీకి తరలివెళ్లి సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చేతిలో మై ఓటు మై రైట్, వోట్ చోరీకి వ్యతిరేకంగా పోరాడుదాం, చెన్నూర్ నియోజకవర్గం అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్ల విశ్వంబర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోనె నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శులు మంతెన లక్ష్మణ్, వేముల రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఉస్కమల్ల రవి, సర్పంచ్ తాళ్ళపెల్లి అంజన్ గౌడ్, సీనియర్ నాయకులు మున్నా భాయి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ప్రధాన వైద్యశాలలో వైద్యుల నిర్లక్ష్యం



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన వైద్యశాలలో వైద్య సేవలపై అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని బీసీ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు దండు వినోద్ ఆరోపించారు.పాము కాటుకు గురైన మహిళ చికిత్సలపై వైద్యశాల సూపరెండెంట్ డాక్టర్ ప్రవీణ్ నిర్లక్ష్యం వహించినందుకు ఆదివారం వైద్యశాలమందు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ...పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యంపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఏమాత్రం ప్రేమ ఉన్న ఈ సూపరెండెంట్‌ను తక్షణమే విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు అరకల రమేష్, కార్మిక విభాగం అధ్యక్షుడు కోడూరు శ్రీహరి, సిరిసిల్ల పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి నరేందర్, మండల అధ్యక్షులు లక్కపాక రాకేష్, గుండేటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మేధావుల మౌనం ప్రమాదకరం

ప్రజాస్వామ్య పరిరక్షణకు
ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి
బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

వాస్తవం : వేములవాడ



మేధావుల మౌనం ప్రమాదకరమని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పిలుపునిచ్చారు.ఓటర్ల జాబితా సవరణపై రాజకీయం చేయడం సరికాదు.. ఎస్ఐఆర్‌పై ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని,"ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం – అరాచకత్వాన్ని తరిమికొడదాం" అనే అంశంపై మేధావులతో వేములవాడ పట్టణంలోని శ్రీ మహాదేవ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం చర్చా గోష్ఠి కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి గంగాడి మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ.. "మేధావుల మౌనం ప్రమాదకరం. ప్రజాస్వామ్య వ్యవస్థలో చోటుచేసుకునే పరిణామాలపై మేధావులు స్పందించాలి. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో సమాజంలోని ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనేది కొత్తగా ప్రారంభించిన ప్రక్రియ కాదని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారత ఎన్నికల వ్యవస్థలో ఓటర్ల జాబితా సవరణ కొనసాగుతున్న ప్రక్రియ అని వివరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా ఓటర్ల జాబితాల సవరణ జరిగిందని గుర్తుచేశారు.ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ పార్టీ అనవసర రాజకీయాలు చేస్తు ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో మరణించిన వ్యక్తుల పేర్లు కొనసాగడం, ఒకే వ్యక్తి పేరు రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల నమోదు కావడం, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు కొనసాగడం వంటి సమస్యలను గుర్తించి సరిచేయడం ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమైన అంశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు మేధావులు, విద్యావంతులు, ప్రముఖులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు

మల్లెపాక రాకేష్‌కు ఘన సన్మానం

నూతన బాధ్యతలు స్వీకరించిన రాకేష్.. ఇద్దరు యువకులకు పార్టీలోకి ఆహ్వానం



వాస్తవం : వర్ధన్నపేట: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మల్లెపాక రాకేష్ నూతనంగా బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు, జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు నాంపెల్లి యాకయ్యలు రాకేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా అధ్వర్యంలో ఇద్దరు యువకులను బీజేపీలోకి ఆహ్వానించారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి సట్ల అనిల్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పెందోట పవన్, మూల రాము, వేల్పుల కార్తీక్, దుర్గయ్య, దూడయ్య, కృష్ణమూర్తి, రాకేష్, భిక్షపతి, తుళ్ల శ్రావణ్, నాంపెల్లి శ్రీను, పొన్నాల రవి, మచ్చ రాజు, బొమ్మెర సాయి, తాటికాయల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరాటం

అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకుండా చూడాలి
న్యూఢిల్లీలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో'లో
ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వాస్తవం : వర్ధన్నపేట

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కే పునాది అని, ప్ర తి పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత అం దరిపై ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అ న్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేర కు న్యూఢిల్లీలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు వ్యతిరేకంగా నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని, ప్రతి అర్హు డికి ఓటు హక్కు కల్పించేలా ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవ స్థను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పో రాటానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తూళ్ల రవి పాల్గొన్నారు.అలాగే ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి, నియో జకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొక్కల ప్రమో ద్, జిల్లా నాయకుడు బిర్రు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం, దమ్మన్నపేట సర్పంచ్ దుబ్బ అంజయ్య, ల్యాబర్తి ఉపసర్పంచ్ సంకినేని గంగరాజు తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవా యాత్ర విజయవంతం

700 మందికి పైగా వైద్య సేవలు.. బయటపడ్డ రక్తహీనత, బీపీ, టీబీ కేసులు

వాస్తవం:చర్ల : నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ (ఎన్ఎంఓ) తెలంగాణ ఆధ్వర్యంలో, సే వా భారతి, వనవాసి కళ్యాణ పరిషత్ సహకారంతో చర్ల మండలంలోని గిరిజన ప్రాం తాల్లో అక్టోబర్ 30 నుండి నవంబర్ 1 వరకు నిర్వహించిన శ్రీ రామదాసు స్వాస్థ్య సే వా యాత్ర విజయవంతంగా ముగిసింది. ఈ మూడు రోజుల యాత్రలో 700 మందికి పైగా గిరిజనులకు వైద్య పరీక్షలు, మందులు అందించారు.వైద్య శిబిరాల్లో 83 మం దిలో రక్తహీనత, 35 మందికి అధిక రక్తపోటు, 19 మందికి మధుమేహం, 5 గురికి క్షయవ్యాధి, 17 మందికి కంటి సమస్యలు గుర్తించారు. వీరిలో 6 గురికి తీవ్ర రక్తహీ నత ఉన్నట్లు తేలింది. చిన్నారుల్లో పోషకాహార లోపం, చర్మవ్యాధులు ఎక్కువగా కనిపిం చాయి.వైద్య సేవలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, అంటువ్యాధుల నివా రణపై అవగాహన కల్పించారు. తీవ్ర సమస్యలు ఉన్నవారిని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల కు అనుసంధానం చేసి తదుపరి చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని నిర్వాహ కులు తెలిపారు.

ప్రజాస్వామ్య రక్షణకై
మహాపాదయాత్ర

ఎన్నికల ఫలితాలను బట్టి ఈవీఎంలపై
ఆరోపణలా ? : వై. శ్రీధర్

వాస్తవం : రాజేంద్రనగర్



కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రా మచందర్ రావు అధ్యక్షతన ప్రజాస్వామ్య రక్షణకై నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని గోల్కొండ, గోషామహల్ జిల్లా ఇన్చార్జి వై. శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు లాల్ బహదూర్ స్టేడియం వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుండి పాదయాత్ర మొదలుకానుం దని తెలిపారు. బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. కాం గ్రెస్ పార్టీ ఎన్నికల ఫలితాలను బట్టి ఈవీ ఎంలపై ఆరోపణలు చేయడం సిగ్గుచేట న్నారు. ఓడిపోయిన ప్రతిసారి ఆ ఓటమి కి కారణం ఎన్నికల ప్రక్రియ అని చెప్ప డం కాంగ్రెస్ నైజం అని ఆరోపించారు. ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేయ డం పరిపాటైందని అన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ తెచ్చిన రాజ్యాంగాన్ని అవ మానిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మో డీపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న కాం గ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. ఆరోపణలను తిప్పికొడు తూ కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్ప డానికి చేస్తున్న పాదయాత్రను విజయ వంతం చేయాలని పార్టీ నాయకులను కోరారు.

ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏ టి ఏ)
నూతన కమిటీ ఎన్నిక

ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్

వాస్తవం : చర్ల



చర్ల మండల ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏ టి ఏ) నూతన కమిటీని ఆదివారం ఏ హెచ్ ఎన్ ఉంజు పల్లి పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధా న కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలపై చర్చి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జీవో-3 స్థానంలో ఆదివాసులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రత్యేక చట్టం తేవాలని, పిఆర్సి ని వెం టనే అమలు చేయాలని, పెండింగ్ 4 డీజేలను మం జూరు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పున రుద్ధరించాలని, ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులు, పి జి హెచ్ ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నూతన కమిటీలో అధ్యక్షులుగా శ్యామల రామా రావు, ప్రధాన కార్యదర్శిగా సోయం శేషు, ఉపాధ్యక్షు లుగా దేశ ధనలక్ష్మి, కోర్స హైమావతి, కోశాధి కారిగా మెండి రాజకుమార్, అర్గనైజింగ్ సెక్రటరీలుగా కే.రాజ బాబు, కారం సురేష్, మహిళా కార్యదర్శులుగా సుజాత, వరలక్ష్మి, సుగుణ, లక్ష్మి, జయమ్మ తదితరులు ఎన్నిక య్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బెండ బోయిన సత్యనారాయణ, జిల్లా నాయకులు కోర్స చిట్టిబాబు, తోకల లక్ష్మీపతి, పూనెం వెంకటరమణ పాల్గొన్నారు.



హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు

వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో జరిగేహైదరాబాద్,రంగారెడ్డి,మహబూబ్‌న గర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజక వర్గం లోని వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో హె ల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు డివిజన్ మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు. ఈ డెస్క్ లో అనుభవజ్ఞులైన యువకు లను నియమించి పట్టభద్రుల ఓటరు న మోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు దేదీప్య. ఆదివారం దేదీప్య రహమత్ నగర్ , మధురానగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను సందర్శించి పట్టభద్రుల ను కలిసి అర్హులైన వారికి ఫారం 18 అందజేశారు. ఈ కార్యక్రమంలో దేదీప్య శ్రీవారు విజయ్ తో పాటు రమణ, జ హంగీర్ , అరుణ్ రాకేష్, బాలుతో పాటు లావణ్య పాల్గొ న్నారు. ఈ సందర్భంగా దేదీప్య మాట్లా డుతూ అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను నమోదు చేసుకోవాలని పట్టభద్రులను కోరారు. నవంబర్ 6(20 26) తారీకు వరకే గడు వు ఉందని, పట్ట భద్రులు ప్రతి ఒక్క రు తమ ఓటు నమోదు చేసుకో వాల్సిందిగా కోరారు.

జన గణన, కుల గణనలో బీసీ కాలాన్ని పెట్టాలి

ప్రభుత్వం ఇస్తానన్న మూడు డిక్లరేషన్లు
అమలు చేయకపోతే
దశలవారీగా పోరాటలు చేస్తాం : బిఎల్ఎఫ్

వాస్తవం : కాసిపేట



మంచిర్యాల జిల్లా కేంద్రం లోని పూలే భవన్‌లో బహు జన లెఫ్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం పసులేటి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భం గా నాయకులు, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సంకె రవి, పసులేటి వెంకటేష్, మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం నిర్వ హిస్తున్న జనగణన కులగణనలో బీసీ కాలాన్ని పెట్టకుం డా బీసీల జనాభా,ఆర్థిక, సామాజిక,రాజకీయ లెక్కలు తియ్యడం లేదని,దీనివలన బీసీలు భవిష్యత్తులో తీవ్రం గా నష్టపోయే పరిస్థితి ఉందని బీసీ కాలాన్ని పెట్టాకుండా లేవలం జనాభా లెక్కలు తియ్యడం మూలంగా బీసీలకు వచ్చే ప్రయోజనం ఏమి లేదని బిఎల్ఎఫ్ నాయకులు వ్యాఖ్యానించారు.బీసీ కాలాన్ని జనగణన కులగణనలో పెట్టి బీసీల యొక్క పూర్తి స్థాయి వివరాలు తెలియజే యాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. జనగణన కులగణనలో బీసీ కాలాన్ని చేర్చాలని, ప్రభు త్వం ఇచ్చినటువంటి హామీలైన ఎస్సీ ఎస్టీ, బీసీ మూడు డిక్లరేషన్లు అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తిసుకురావడం కోసం ప్రజలను చైతన్యం చె య్యడం కోసం రౌండ్ టేబుల్ సమావేశాలు బిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగితుందన్నారు. ఈ సమా వేశంలో బిఎల్ఎఫ్ కన్నూరి సమ్మయ్య,దూలం.శ్రీనివాస్, ప్రజా ప్రజా ప్రంట్ జైపాల్ సింగ్, జయరావు, సుందిల్ల మల్లేష్,సరిత ,రమాదేవి, మహేందర్, తాడూరి పోచన్న, ధర్మన్న,శ్రీనివాస్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేలో నిర్లక్ష్యం..
లైసెన్స్డ్ సర్వేయర్ లైసెన్స్ సస్పెన్షన్

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా కేటాయించిన విధులు నిర్వర్తించడంలో అలసత్వం ప్రదర్శించిన లైసెన్స్డ్ సర్వే యర్ బాలకృష్ణ లైసెన్స్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్ సస్పెన్షన్ చేశారు.భూముల రీ సర్వేలో భాగంగా మొదటి దశలో జిల్లాలోని 70 గ్రామాల్లో రీ సర్వే చే యాలని ప్రభుత్వం నిర్ణయించగా, షెడ్యూల్ ప్రకారం ఆ యా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, మండల సర్వే యర్లతో పాటు, ప్రభుత్వ ఆమోదం పొందిన లైసెన్స్డ్ సర్వేయర్లు భూముల రీ సర్వే ప్రక్రియలో పాల్గొంటున్నా రు.జిల్లాలోని గంభీరావుపేట మండలం కుర్దు లింగంపల్లి గ్రామంలో భూముల రీ సర్వే కొనసాగు తుండగా, సర్వే కోసం కేటాయించిన లైసెన్స్డ్ సర్వే యర్ ఎం బాలకృష్ణ గత కొన్ని రోజుల నుండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ భూముల రీ సర్వే ప్రక్రియలో పాల్గొన కుండా గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ సంబంధిత లైసెన్స్డ్ సర్వే యర్‌పై చర్యలు తీసుకున్నారు.లైసెన్స్డ్ సర్వేయర్ బాలకృష్ణ లైసెన్స్ ను సస్పెన్షన్ చేస్తూ ఆది వారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రి యలో భాగ స్వామ్యమైన అధికారులు అందరూ బాధ్య తాయుతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.

వైకుంఠదామాలను పరిశీలించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం లవ కుమార్

వాస్తవం : జూబ్లీహిల్స్



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజక వర్గం శాసన సభ్యులు వి. నవీన్ యాదవ్ ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో రా నున్న దీపావళి పండుగ సందర్భంగా వైకుం ఠదామం (శ్మశాన వాటిక) లో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య స్ట్రీట్ లైట్ విభాగం అధికారు లతో ఆదివారం కృష్ణకాంత్ పార్క్ వద్ద ఉన్న, పక్కనే ఎదురుగా ఉన్న శ్మశాన వాటికల ను పరిశీలించారు డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం లవకుమార్. ఈ కార్యక్రమంలో డివి జన్‌కి సంబంధించిన వివిధ హోదాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్ఞానేశ్ జైలుకే



- ప్రధాని మోదీ, అమిత్ షా కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదు
- 'ఓట్ బచావో.. దేశ్ బచావో' ర్యాలీలో గళమెత్తిన ఇండి కూటమి నేతలు
- బీజేపీ చేస్తున్నది కేవలం ఓట్ల చోరీ కాదు.. ప్రజాస్వామ్యానికి తీరని ద్రోహం
- ఎన్నికల అక్రమాలతోనే మోదీ, షా ప్రధాని, హోంమంత్రి అయ్యారు
- అందరికీ అవకాశం ఉండే శివుడి బారాత్ వంటి దేశం కావాలి: రాహుల్
- మోదీ గద్దె దిగాల్సిందే: ఖర్గే.. యూపీ ఎన్నికల నుంచే బీజేపీ ఔట్: అఖిలేశ్

న్యూఢిల్లీ, నవంబరు 1 : బీజేపీ ఓట్ల చోరీ, 'సర్' పేరిట అక్రమాల్లోభాగస్వామి అయిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ జైలుకు వెళ్లక తప్పదంటూ ఇండి కూటమి కదం తొక్కింది. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించింది. జ్ఞానేశ్‌కు ఉద్వాసన పలికే వరకు తమ పోరు ఆగదని స్పష్టం చేసింది. 'ఓట్ బచావో, దేశ్ బచావో' పేరిట ఆదివారం ఇండి కూటమి ఢిల్లీలో మెగా ర్యాలీ, రాంలీలా మైదానంలో సభ నిర్వహించింది. ఇండి కూటమి నేతలంతా ఇందులో పాల్గొని బీజేపీ ఓట్ల చోరీపై తీవ్రస్థాయిలో గళమెత్తారు. ఆదివారం మధ్యాహ్నం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి ప్రతిపక్ష నేతలు మింటో రోడ్, కన్నాట్ ప్లేస్ జంక్షన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలోని రాంలీలా మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతిపక్ష నేతలంతా ఒకే ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించారు.దేశం నలుమూలల నుంచి కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్షాల నేతలు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. 'ఓటు దొంగలు గద్దె దిగాలి. ఓటును కాపాడండి.. దేశాన్ని రక్షించండి' అంటూ నినాదాలు చేశారు. వారంతా చేరుకోవడంతో రాంలీలా మైదానం నిండిపో యింది.మైదానం వెలుపల కూడా పెద్ద సంఖ్యలో జనం నిలిచిపోయారు. మెగా ర్యాలీకి సారథ్యం వహించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, ప్రియాంకా గాంధీ, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా, సమాజ్‌వాదీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, తృణమూల్ చీఫ్ మమతా బెనర్జీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తదితరులు సభలో ప్రసంగించారు.దేశంలో జరుగుతున్నది సాధారణ ఓట్ల చోరీ కాదని.. అది ప్రజల గొంతుకను దొంగిలించడమని, ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ద్రోహమని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్, హరియాణా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోనే కాదు.. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. ఈవీఎంల ద్వారా, ఓటర్ల జాబితాల్లో పేర్లు తొలగించడం, చేర్చడం ద్వారా అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. సీఈసీ జ్ఞానేశ్‌ను పదవి నుంచి తొలగించడమే దేశాన్ని సరైన దారిలోకి తీసుకెళ్లే తొలి అడుగు అని పేర్కొన్నారు. 2024 ఎన్నికల తర్వాత 15 శాతం భారతీయ ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని.. దీనివల్ల మొత్తం ఎన్నికల ప్రక్రియే ప్రహసనంగా మారిందని పేర్కొన్నారు. ఎన్నికల అక్రమాల ద్వారానే మోదీ, షా ప్రధాని, హోంమంత్రి అయ్యారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఎక్కడికీ వెళ్లరని అమిత్ షా అంటున్నారని, మోదీ పదవి వదిలి పారిపోవాలనుకున్నా తాము వదిలిపెట్టే ప్రసక్తే లేదని... జ్ఞానేశ్ తర్వాత మోదీనే వెంటాడుతామని చెప్పారు. ఇక కులం, మతం, వర్గం, ఆర్థిక, సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా దేశంలో అందరికీ సమాన అవకాశాలు లభించాలని పేర్కొంటూ 'శివుడి బరాత్'ను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. "శివుడి బరాత్ గురించి అంతా వినే ఉంటారు. అందులో ఎలాంటి భేదం లేకుండా ఎవరైనా పాల్గొనవచ్చు. ఆ తాండవంలో ఎవరైనా నృత్యం చేయవచ్చు. ఎవరైనా అక్కడికి వెళ్లవచ్చు. మాకు అలాంటి భారతదేశమే కావాలి. అదానీ వంటి ఎవరో కొందరు వ్యక్తులకే అన్నీ సొంతమయ్యే దేశం కాదు. అలాంటి దేశాన్ని మేం కోరుకోవడం లేదు" అని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో తమ పార్టీ ఓడిపోలేదని, ఓట్ల చోరీతో బీజేపీ గెలిచిందని తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. బీజేపీ నేతలు దేశ రాజ్యాంగాన్ని దెబ్బతీసి, ప్రజాస్వామ్యాన్ని లూటీ చేశారని ఆరోపించారు. మహిళల గౌరవం దెబ్బతీశారని, ఆఖరికి దేవుడి చందాలను కూడా దొంగతనం చేశారని విమర్శిం చారు. మోదీ గద్దె దిగాల్సిం దేనని, బెంగాల్‌లో బీజేపీకి గుణపాఠం చెబు తామని పేర్కొన్నారు.

మోడీని గద్దె దింపుతాం



ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ..ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ సర్కార్

మోదీని నాలుగోసారి గద్దెనెక్కించడానికే ఓట్ల దోపిడీ

ఈసీ స్వతంత్రతను కోల్పోయింది: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నాడు రావణుడిని ఓడించేందుకు రాముడికి వానర సేన తోడ్పడినట్లు, నేడు మోదీని ఓడించేందుకు వానర సైన్యంలా తమ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమై ఢిల్లీకి చేరుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను, ఓటర్ల జాబితాలను తారుమారు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని విమర్శించారు. ఈ ఓటు చోరీపై రామ్‌లీలా మైదానంలో తాము సమరశంఖం పూరిస్తున్నామని అన్నారు.

న్యూఢిల్లీ: నాడు రావణుడిని ఓడించేందుకు రాముడికి వానర సేన తోడ్పడినట్లు, నేడు మోదీని ఓడించేందుకు వానర సైన్యంలా తమ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమై ఢిల్లీకి చేరుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల వ్యవస్థను, ఓటర్ల జాబితాలను తారుమారు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని విమర్శించారు. ఈ ఓటు చోరీపై రామ్‌లీలా మైదాన్‌లో తాము సమరశంఖం పూరిస్తున్నామని అన్నారు. ఇండియా కూటమి ర్యాలీ ప్రారంభం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. దేశంలో ఇప్పటికే 13.5 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితాల నుంచి అక్రమంగా తొలగించారని, రానున్న రోజుల్లో మరో 20 కోట్ల మంది పేదలు, బలహీన వర్గాలు, ప్రతిపక్ష పార్టీల మద్దతుదారుల ఓట్లను తొలగించడానికి పెద్ద కుట్రలకే తెరలేపుతున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు. కులాలు, మతాలు, వర్గాల పేరిట బ్రిటిష్ వారి మాదిరిగా 'విభజించు పాలించు'సిద్ధాంతంతో తొలి రెండుసార్లు మోదీ ప్రధాని అయ్యారని చెప్పారు. మూడోసారి 2024 ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రాజ్యాంగాన్ని మార్చాలని, దళితులు, గిరిజనులు, మహిళల ఓట్లు తొలగించాలని యోచించారని, అయితే వారు ఆశించిన సంఖ్యలో సీట్లు రాకపోవడంతో ఆయా వర్గాలపై కక్ష పెంచుకున్న మోదీ ప్రభుత్వం వారి ఓట్లను తొలగించడానికి ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. మోదీని మళ్లీ నాలుగోసారి గద్దెనెక్కించడానికి 'సర్'పేరిట జరుగుతున్న ఓట్ల దోపిడీని, ప్రజాస్వామ్య వ్యవస్థల విధ్వంసాన్ని తాము సహించబోమని రేవంత్ హెచ్చరించారు. అన్యాయంపై పోరాటంలో తెలంగాణ నేల ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈ రోజు ఢిల్లీ వేదికగా దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి తాము పోరాడతామని స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి 15 వేల మంది వరకూ రైళ్లలో తరలి వచ్చేలా పీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తే, వారు ఢిల్లీకి రాకుండా అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అనేక రైళ్లను అర్ధాంతరంగా నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశాగరు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, రైళ్లను ఆపేసినా వేలాది మంది తెలంగాణ గడ్డ నుంచి సైనికుల్లా దేశ రాజధానికి తరలివచ్చారని సీఎం చెప్పారు. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం తన స్వతంత్ర తను కోల్పోయి, బీజేపీ ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా పనిచేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. 'సర్'పేరుతో దేశంలోని అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘంలోని ఇతర కమిషనర్ల అభిప్రాయాలను సైతం ప్రధాన ఎన్నికల కమిషనర్ పరిగణనలోకి తీసుకోవడం లేదని స్వయంగా కమిషనర్లు పేర్కొనడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని అన్నారు. ఓటు హక్కును హరించడమంటే ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీయడమేనని చెప్పారు.ఇప్పటికైనా ఎన్నికల సంఘం తన స్వతంత్ర నిర్ణయాలతో పని చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోస్తూ, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా వేలాది మంది కార్యకర్తలు, నాయకులు రామ్‌లీలా మైదానానికి తరలిరావడం రాబోయే ఎన్నికల తర్వాత వచ్చే మార్పుకు నాందిగా అభివర్ణించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ పో రాటంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ ఓట్లను దొంగిలించి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు.ఆ పార్టీ తెలంగాణ పేరు చెబితేనే భయపడుతోందన్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తూ, ఓట్లను తొలగిస్తూ అన్యాయానికి పాల్పడుతున్నందుకు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు శిక్ష తప్పదని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరిం చారు. ఓటు చోరీలో ప్రధాని మోదీ పాత్ర కూడా ఉంది కాబట్టే ఆయన ఒక దొంగను కాపాడుతు న్నారని మంత్రి సీతక్క విమర్శించారు. దేశ ప్రజా స్వామ్య పరిరక్షణకు, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడేందుకు ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా పోరాడాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపుని చ్చారు. అడ్రస్ మారితే ఓటర్ లిస్టు నుంచి ఓట్లను ఎలా తొలగిస్తారంటూ సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టిన ప్పటికీ బీజేపీ ప్రభుత్వం జ్ఞానేశ్‌కుమార్‌ను వెనకేసుకొస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు.



శకునిలా సీఈసీ జ్ఞానేశ్: తేజస్వీ యాదవ్

రాంలీలా మైదానంలో సంప్రదాయంగా రామాయణం జరుగుతుందని, ఇప్పుడు ఓట్ల చోరీ చేసిన వారిపై తాము కురుక్షేత్ర యుద్ధం మొదలుపెట్టామని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ చెప్పారు. సీఈసీ జ్ఞానేశ్ మోదీ కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నారని.. శకునిలా మారిపోయారని ఆరోపించారు. శకుని మోసపూరిత ఆట ఆడటంతోనే తాము యుద్ధం చేయక తప్పడం లేదని పేర్కొన్నారు.

యూపీ నుంచే బీజేపీ పతనం: అఖిలేశ్

రాంలీలా మైదాన్ ప్రజాస్వామ్య యుద్ధానికి ఒక హల్దీ ఘాట్‌గా మారిందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ అన్నారు. 1576లో మొఘల్ సామ్రాజ్యానికీ, మేవార్ రాజ్యానికీ జరిగిన యుద్ధాన్ని ప్రస్తావించారు. ఉత్తరప్రదేశ్ ద్వారా అధికారంలోకి వచ్చిన వారందరూ.. తిరిగి ఉత్తరప్రదేశ్ ద్వారానే నిష్క్రమించక తప్పదన్నారు. ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారణాసి ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌కు డబుల్ జీరో ఇచ్చి బుద్ధి చెప్పారన్నారు. 2022లో ఓట్ల చోరీతోనే యూపీలో బీజేపీ గెలిచిందన్నారు.

అన్నీ బంద్.. రాజ్యమేలుతున్న‘రాబంద్’

ఆదిలాబాద్ రైతు గర్జన సభలో కేటీఆర్ ఫైర్

రాష్ట్రంలో రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేదు

నీళ్లు, కరెంట్, పరిశ్రమలు, పథకాలు అన్నీ బంద్ చేసిన్రు

కేసీఆర్‌లో.. కే అంటే కాలువలు, సీ అంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లు.. కాంగ్రెస్ అంటే కరువు, కన్నీళ్లు, వలసలు అని ధ్వజం

ఆదిలాబాద్: ‘యాసంగి పంట వేస్తే ఆ తప్పు నాది.. ప్రభుత్వానిది కాదంటూ రైతు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్రంలో రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయింది. కేసీఆర్ పాలనలో రైతుల పరిస్థితి బ్రహ్మాండంగా ఉండేది. పుట్లకొద్దీ వడ్లు పండించారు. ఇప్పుడు దుక్కి దున్నొద్దు.. భూములను పడావు పెట్టుకోవాలని చెప్పే పరిస్థితి వచ్చింది. నీళ్లు బంద్.. పరిశ్రమలు బంద్.. కరెంట్ బంద్.. చివరకు వ్యవసాయం కూడా బంద్..రాజ్యమేలుతున్నది ‘రాబంద్’..’ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆయన ప్రసంగించారు.‘ఎల్ నినో ఉత్త ముచ్చట.. అది వేరేవాళ్లకు ఉండవచ్చు.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను వాడుకుంటే అసలు తెలంగాణలో కరువే ఉండదు.. కే అంటే కాలువలు.. సీ అంటే చెరువులు.. ఆర్ అంటే రిజర్వాయర్లు.. కాంగ్రెస్ అంటే కరువు, కన్నీళ్లు, వలసలు.. అందుకే ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు. దీనికి రేవంత్‌రెడ్డిదే బాధ్యత..ఎనుకటి రోజులు తెస్తామని సీఎం గతంలో అన్నారు.. అన్నట్టే చేశారు.. కరువు రాక్షసిని మళ్లీ తీసుకొచ్చారు. చంద్రబాబు నాయుడు కుప్పంకు నీళ్లు తీసుకుపోయాడు. పక్కనే ఉన్న పాలమూరుకు రేవంత్ నీళ్లు ఇవ్వలేకపోయాడు. తెలంగాణ కంటే రెండింతల వర్షపాతం లోటు ఉన్న ఏపీ, కర్ణాటకలో లేని కరువు తెలంగాణలో ఎందుకు వచ్చింది? రైతులు ఒక్క సంవత్సరం ధైర్యంగా ఉండాలి. రైతు గర్జన వరుస సభలను నిర్వహిస్తాం. కేసీఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నారు. ఆయన నాయకత్వంలో ఆదుకుంటాం..’ అని కేటీఆర్ తెలిపారు. ‘ఎన్నికలకు ముందు రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. 21 లక్షల మంది రైతులకు రైతుబంధు అమలు చేయాలి. 36 వేల మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామన్న హామీ ఏమైంది? ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 108 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరం. తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర సీఎంతో మాట్లాడేందుకు రేవంత్‌రెడ్డికి మూడేళ్లు పట్టింది. అయినా అది డ్రామానే. కాళేశ్వరం, పాలమూరు-- రంగారెడ్డి ప్రాజెక్టులను సక్రమంగా వినియోగించుకుని ఉంటే తెలంగాణలో ఒక ఎకరం కూడా ఎండిపోయే పరిస్థితి ఉండేది కాదు. నీళ్లిస్తే యూరియా ఇవ్వాలి, పంటలు పండితే కొనుగోలు చేయాలి, రైతులకు అండగా నిలవాలి.. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రాన్ని నడుపుతున్నది నల్లమల పిల్లి..’ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ‘రాష్ట్రంలో రైతుబంధు బంద్ అయ్యింది కానీ.. రాహుల్ బంధు మాత్రం బంద్ కాలేదు.. రైతులకు డబ్బులు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం.. ఢిల్లీకి మాత్రం డబ్బులు క్రమం తప్పకుండా పంపుతోంది. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారీ రేవంత్‌రెడ్డి కప్పం కట్టి వస్తున్నారు. కప్పం కట్టకపోతే ఆయన సీఎం పదవి రెన్యువల్ కాదు. బీజేపీ, కాంగ్రెస్ తోడుదొంగలు.. బడే భాయ్..ఛోటే భాయ్ కలిసి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారు...’ అని కేటీఆర్ విమర్శించారు. ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవలక్ష్మి, డాక్టర్ సంజయ్, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లాలోని తలమడుగు మండలంలో ఇటీవల మరణించిన రైతు కుటుంబాలను కేటీఆర్ పరామర్శించారు. బీఆర్ఎస్ తరఫున ఆర్థిక సాయం అందజేశారు.



రాయిని సైతం రత్నంగా తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయుడే

మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



వాస్తవం : బెజ్జంకి

రాయిని సైతం రత్నంగా తీర్చిదిద్దేది సమాజంలో ఒక్క ఉపాధ్యాయుడికే దక్కుతుందని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అక్షర గణిత సామ్రాట్ బిరుదును అందుకున్న బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు పుల్లూరి ప్రభాకర్ పదవీ విరమణ సందర్భంగా ఆదివారం జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రసమయి బాలకిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు స్థానం సమాజంలో ఎంతో గొప్పదని ఇంజనీర్లు, డాక్టర్లు, సైంటిస్టులు, న్యాయవాదులను తయారు చేసే శక్తి ఒక్క గురువుకే ఉందన్నారు. ఉపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందుతున్న పుల్లూరి ప్రభాకర్ సమాజ నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు.. ఒక గురువు తన విద్యాబోధన ద్వారా ఇంజనీర్లు ,డాక్టర్లు,సైంటిస్టులు, న్యాయవాదులు, ఉన్నత పదవుల్లో ఉన్నతాధికారులను తయారు చేయగలడని అన్నారు. సమాజంలో ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తుల వెనుక ఒక గురువు కృషి, మార్గదర్శనం, తప్పకుండా ఉంటాయని వివరించారు. అన్ని రంగాల్లో నిపుణులను తయారు చేసే గురువును తయారు చేయడం మాత్రం అంత సులభం కాదని, గురువు వృత్తి ఎంతటి గొప్పదో అక్షరాలను అంకెలలో చెప్పి అక్షర గణిత సామ్రాట్ బిరుదునందుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా బెజ్జంకి మండలకి పేరు ప్రతిష్టలు తెచ్చిన ఘనత కొల్లూరు ప్రభాకర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సర్పంచ్ లు బొల్లం శ్రీధర్ పెద్దన్న, తాళ్లపల్లి భీమయ్య, ఎర్రవెల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ దుమాల మహేష్, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, ఎల శేఖర్ బాబు, ఎలుక దేవయ్య, గుబిరే మల్లేశం, వార్డు సభ్యులు తిప్పారపు మహేష్ ,పవ్వడి మల్లికార్జున్, చెరుకూరి నర్సయ్య, అమర గొండ రాజు, బోడిగే అనిల్, కల్లూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

ఎస్. వెంకటేష్

వాస్తవం : రాజేంద్రనగర్

నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కోరారు. ఆదివారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్‌లలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న యువతీ యువకులకు ఆయన ఉచితంగా దరఖాస్తు ఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... పట్టభద్రులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. డివిజన్ పరిధిలోని నిరుద్యోగ యువతకు నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. కాలనీల అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు తమ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సమయానికి దరఖాస్తులను పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైసి రెడ్డి, కొంపల్లి జగదీష్, ప్రవీణ్, వెంకటరమణ అనిల్, సంతు గౌడ్ మ, సంతోష్, శివ నందు, రిషి, నరేష్ యోగి, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు..



దేశ్ కి బచావో -ఓట్‌కి బచావో

మహా ర్యాలీలో పాల్గొన్న ‘ఖని’ కాంగ్రెస్ శ్రేణులు



వాస్తవం : గోదావరిఖని

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఆదివారం జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ లక్ష్యంగా నిర్వహించిన “దేశ్ కి బచావో -- ఓట్ కి బచావో” మహా ర్యాలీలో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారి ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ ముస్తఫా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేష్, బీసీ సెల్ చైర్మన్ కోదండ, కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్, మైనారిటీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అసిఫ్ పాషా, ప్రచార కమిటీ చైర్మన్, 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము, సోషల్ మీడియా అధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ సతీష్ తదితరులు ఈ మహా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎండీ ముస్తఫా, బొంతల రాజేష్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ పోరాటంలో భాగస్వాములైన నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

కొమురం భీమ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన అదానీ ఫౌండేషన్

వాస్తవం : కాసిపేట

మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, గట్రాపల్లి గ్రామపంచాయతీ లోని సాలే గూడెం లో గోండు వీరుడు కొమరం భీమ్ వర్ధంతి వేడుకలను అదాని ఫౌండేషన్ దేవపూర్ వారు ఘనంగా నిర్వహించారు. గిరిజనుల హక్కులైనా “జల్ జంగిల్ జమీన్” అనే నినాదంతో పోరాటం చేసి ఆదివాసుల సాంస్కృతి, సాంప్రదాయాలకు గుర్తింపు తీసుకవచ్చి ఆదివాసుల అభ్యున్నతి కోసం కొమురం భీమ్ చేసిన విశేష కృషిని గౌరవిస్తూ గోండు వీరుడు కొమరం భీమ్ కి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆదివాసుల ఉన్నతి కోసం ఆయన చేసిన సాహసోపే తమైన పోరాటాలు ఆయన త్యాగాలను ధైర్య సాహసాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, కమ్యూనిటీ ప్రతినిధులు, రాయి సిడం అధ్యక్షుడు, కుమ్రం.జనార్ధన్, గిరిజన యువ నాయకుడు సిడం గణపతి, కోశాధికారి పెంద్రం ప్రభాకర్, గిరిజన నాయకులు బద్ది శ్రీనివాస్, కొమ్ముల బాపు, బాపూరావు.. గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు,ఓరియంట్ సిమెంట్ తరపున ఆదాని ఫౌండేషన్ వారు, సాగర్ , సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.



నిరంతర సాధనతో క్రీడాకారులు రాష్ట్రానికి మంచి పేరు తేవాలి

తోకల శ్రీనివాస్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

నిరంతర సాధనతో తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాసరెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ లోని పల్లె చెరువు వ్యాసపురి లో స్వర్గీయ సమ్ రెడ్డి సుదర్శన్ రెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్- 2026 ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు. టోర్నమెంట్లో వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలను అందజేసి అభినందించారు. పురుషుల విభాగంలో ప్రథమ స్థానంలో విజయం సాధించిన స్వర్ణ నాయుడుకి నగదు బహుమతిని అందజే శారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ స్టేట్ టేబుల్ టెన్నిస్ అసోసి యేషన్ అధ్యక్షురాలు కే.కే. మహేశ్వరి, జనరల్ సెక్రెటరీ పి. నాగేందర్ రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఏ.ఎల్. నరేష్ రెడ్డి, ధనుంజయ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.





భగవంతుడు సర్వాంతర్యామి. అనేక రూపాలు.. కోటానుకోట్ల పేర్లు. ఏ విధంగా స్మరించినా భక్తులకు కనిపించి, వారి కోరికలు తీరుస్తారని అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. అయితే ఆ కోరికలు నిస్వార్థమైనవిగా, సహేతుకమైనవిగా ఉండాలని ప్రవచించారు.ఆదివారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ధన్వాడ, మంథనిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులను ఉద్దేశించి స్వామీజీ ప్రసంగించారు. భగవంతుడిని నిస్వార్థంగా స్మరిస్తూ, ధర్మాన్ని ఆచరిస్తే జీవితంలో విజయం సాధించవచ్చని, మానవసేవే మాధవసేవగా భావించి అహింసా మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు.

భగవంతుడు సర్వాంతర్యామి

నిస్వార్థ కోరికలు తీరుస్తాడు

- భక్తి మార్గంలో నడిస్తే.. ధర్మమే మనల్ని రక్షిస్తుంది
- ధన్వాడ, మంథనిలో గణపతి సచ్చిదానంద స్వామిజీ దివ్య ప్రవచనం
- స్వామి వారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయి
- మంథని ప్రాంతంలో స్వామివారు అడుగుపెట్టడం గొప్ప అదృష్టం





జనోదయ : మంథని :

భగవంతుడు సర్వాంతర్యామి. అనేక రూపాలు.. కోటానుకోట్ల పేర్లు. ఏ విధంగా స్మరించినా భక్తులకు కని పించి, వారి కోరికలు తీరుస్తారని అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణ పతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. అయితే ఆ కోరికలు నిస్వార్థమైన విగా, సహేతుకమైనవిగా ఉండాలని ప్రవచించారు.ఆదివారం ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానం మేరకు ధన్వాడ, మంథనిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులను ఉద్దేశించి స్వామీజీ ప్రసంగించారు. భగవం తుడిని నిస్వార్థంగా స్మరిస్తూ, ధర్మాన్ని ఆచరిస్తే జీవితంలో విజయం సాధిం చవచ్చని, మానవసేవే మాధవసేవగా భావించి అహింసా మార్గంలో పయ నించాలని పిలుపునిచ్చారు.

ధన్వాడకు స్వామివారి రాక.. భక్తుల ఆనందం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ఆది వారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ విచ్చేశారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో చేరుకున్న స్వామీజీకి మంత్రి శ్రీధర్‌బాబు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికి, తోడ్కొని వచ్చారు. అనంతరం మంత్రి నివాసానికి చేరు కున్న స్వామీజీ, ధన్వాడ లోని దత్తాత్రే య స్వామి ఆలయంలో లోక కల్యా ణార్థం నిర్వహించిన మహా పూర్ణా హుతి యజ్ఞంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజ ల అనంతరం భక్తులను ఉద్దేశించి దివ్య ప్రవచనం చేశారు.

భగవంతుడికి జయం అక్కర్లేదు.. భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తారు

భగవంతుడు ఎక్కడో లేడని, మన హృద యాల్లోనే కొలువై ఉంటాడని స్వామీజీ పేర్కొ న్నారు. మనం భగవంతుడిని పూలతో పూజించి, నైవేద్యం సమర్పిస్తామని, భక్తితో సమర్పించిన నైవేద్యాన్ని భగవంతుడు సూక్ష్మ రూపంలో ఆరగిస్తారని వివరించారు. భగవం తుడికి జయం అవసరం లేదని, ఆయనను విశ్వసించే భక్తులకు విజయాన్ని అందిస్తారని అన్నారు. భగవంతుడిని కుటుంబ సభ్యుడిగా భావించి, మనస్ఫూర్తిగా ఆరాధించాలని సూ చించారు. కోరికలు కోరడంలోనూ నిస్వార్థం, సహేతుకత ఉండాలని హితవు పలికారు. మనిషి ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా భగవం తునిపై విశ్వాసాన్ని కోల్పోకూడదని, ధర్మాన్ని

బ్రిటిష్ కాలం నాటి తిరుపతి కథను వివరించిన స్వామీజీ

పాటిస్తూ ముందుకు సాగాలని చెప్పారు. భగవంతుడి మహిమను వివరిస్తూ బ్రిటిష్ పాలన కాలంలో తిరుపతిలో జరిగిన ఒక కథను స్వామీజీ భక్తులకు వివరించారు. అప్పట్లో తిరుమల శ్రీవారికి నైవేద్యం సమర్పించే అర్చకులు, దేవుడికి సమర్పించిన నైవేద్యాన్ని వారే తింటున్నారని ఒక కలెక్టర్ అనుమానించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని నిరూపించాలనే సంకల్పంతో ప్రధాన అర్చ కుడు, ఇతర అర్చకులతో కలిసి కలెక్టర్ సమక్షంలోనే నైవేద్యాన్ని సమర్పించారని చెప్పారు.తెర లేకుండా పూజలు నిర్వహించిన అనంతరం నైవేద్యాన్ని కలెక్టర్ ముందు ఉంచగా, ముందుగా సమర్పించిన ఆహారా నికి, తర్వాత తీసుకొచ్చిన నైవేద్యానికి తేడా కనిపించిందని వివరించారు. ఈ ఘటనతో భగవంతుడి మహిమను గుర్తించిన కలెక్టర్ అర్చకులను అభినందించారని స్వామీజీ పేర్కొన్నారు. భగవంతుడి లీలలు అపార మని, ఆయన సర్వాంతర్యామి అని ఈ కథనం ద్వారా వివరించారు.

స్వామివారి రాకతో మంథని గడ్డ పులకించింది

ధన్వాడలో కార్యక్రమం అనంతరం స్వామీజీ రోడ్డు మార్గంలో మంథనికి చేరుకున్నారు. అక్కడి శివకిరణ్ గార్డెన్స్‌లో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు దర్శనమిచ్చి, వారిని ఉద్దేశించి ప్రసంగించారు. స్వామివారి రాకతో మంథని ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.







మంథని ప్రాంతంలో స్వామివారు అడుగుపెట్టడం గొప్ప అదృష్టం

రెండుమూడేళ్ల నిరీక్షణ ఫలించింది

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



స్వామి వారు మంథని, ధన్వాడ ప్రాంతంలో అడుగుపెట్టడంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భావోద్వేగంగా మాట్లాడారు. “స్వామివారి దర్శన భాగ్యం లభించాలంటే ఎన్నో ఏళ్ల నిరీక్షించాల్సి వస్తుంది. ఒక్క క్షణం, రెండు క్షణాలు స్వామివారి దివ్య ఆశీస్సులు పొందే అవకాశం లభించడం కూడా గొప్ప అదృష్టం. గత రెండుమూడేళ్లుగా మా అమ్మగారు జయశ్రీ, నా సతీమణి, కుటుంబ సభ్యులు స్వామివారు ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలకు ఆశీర్వచనాలు అందించాలని కోరుకుంటున్నాం. ఇన్ని రోజుల నిరీక్షణకు నేడు ఫలితం దక్కింది” అని పేర్కొన్నారు. ధన్వాడలో దత్తాత్రేయ స్వామి ఆల యాన్ని స్థాపించుకున్న తర్వాత స్వామివారు అక్కడికి విచ్చేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప విశేషమని మంత్రి అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు శు భాశీస్సులు ఆశీర్వచనాలు అందించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రముఖులు జిల్లా ఎస్పీ కలెక్టర్ ప్రజలు భక్తులు వేలాదిగా తరలివచ్చి పాల్గొనడం అభినందనీయమన్నారు.స్వామివారి పాదాలకు నమస్కరించి, మంథని ప్రజల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల కష్టాలు తొలగి.. సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

స్వామివారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, పెద్దపల్లి, జయ శంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలు, ముఖ్యంగా మంథని, ధన్వాడ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రజల కష్టాలు తొలగి పో యి, అందరూ బాగుండాలని, ప్రశాంతంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలి పారు.స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలకు మంచి జరుగుతుందని, ఎన్ని కష్టాలు ఎదురైనా దత్తాత్రేయ స్వామివారి ఆశీస్సులతో వాటిని అధిగమించగలమనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఎల్లప్పుడు మంథని ప్రాంతం పై స్వామివారి ఆశీస్సులు ఆశీర్వాదం ఉం టాయని మంత్రి తెలిపారు. స్వామి వారికి అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్‌సింగ్ దంపతులు, మంత్రి లక్ష్మణ్‌కుమార్ సతీమణి, జిల్లా కలెక్టర్ రామ గుం డం పోలీస్ కమిషనర్, స్థానిక ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.